విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com


# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 310 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|




## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

- ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
- అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్
- దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు

**న్యూఢిల్లీ,**
ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు -మిగతా 2 లో

# భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్

పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ



### లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం

- పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు
- భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు
- సమర్థంగా తిప్పికొట్టిన రోణ దళాలు
- ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు

**న్యూఢిల్లీ,**
భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు– -మిగతా 2 లో







## జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా

- ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తారా
- పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ

**న్యూఢిల్లీ,**
భారతదేశంపై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి -మిగతా 2 లో




## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు

**ఖమ్మం,**
ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి -మిగతా 2 లో



# భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే

- ఉగ్రవాదాన్ని ఎగదోస్తే.. మీకు నూకలు చెల్లినట్లే
- దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తే తాటతీస్తాం
- ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ర్యాలీలో సీఎం రేవంత్

**హైదరాబాద్,**
ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో -మిగతా 2 లో






## 14మంది పాక్ జవాన్ల దుర్మరణం

### ఐఈడి పేలుడుతో బలూచీలో వరుస దాడులు

**ఇస్లామాబాద్,**
బీఎల్‌ఏ వరుస దాడులతో పాక్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ ఆర్మీ వాహనంపై బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడి చేసింది. ఐఈడీ బాంబులతో పాక్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బీఎల్‌ఏ దళాలు -మిగతా 2 లో



## మద్యం స్కామ్ కేసులో నిందితులకు షాక్

- ధనుంజయ్ రెడ్డి తదితరులకు బెయిల్ తిరస్కరణ
- విచారణ ఈ నెల 13కు వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,**
ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ ముగ్గురికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు -మిగతా 2 లో

# ఉగ్రవాదులు లక్ష్యంగానే భారత్ దాడులు



- పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా
- శవపేటికలపై పాక్ జెండాలు కప్పడంలో అర్థం ఏమిటో
- పాకిస్థాన్‌లో ఇలాంటి ఆచారం ఉందేమో
- గతంలో దాడులకు సంబంధించిన వివరాలు ఎన్నో ఇచ్చాం
- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి

**న్యూఢిల్లీ,** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో కేవలం ఉగ్రవాదులను మాత్రమే హతమార్చినట్లు– విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పౌరులు చనిపోయారన్న పాకిస్థాన్ ఆరోపణలను ఆయన -మిగతా 2 లో

# లాహోర్ ను వీడండి

### తమ పౌరులకు అమెరికా హెచ్చరికలు




**న్యూఢిల్లీ,**
భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఒకరిపై ఒకరు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికా అప్రమత్తమైంది. ఈ మేరకు పాక్‌లోని తమ పౌరులు, దౌత్యవేత్తలను అప్రమత్తం చేసింది. వెంటనే లాహోర్ ను వీడి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఆదేశించింది. ఈ మేరకు -మిగతా 2 లో

www.prajaswecha.com ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

(మొదటి తరువాయి)

రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు-వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు.

# భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్

(మొదటి తరువాయి)

భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు- విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మెర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు-, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు- పాకిస్థాన్ ప్రకటించింది.

# భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే

(మొదటి తరువాయి)

భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు- ఆయన వివరించారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని అన్నారు. బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు- పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం అని రేవంత్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగి

## ఉగ్రవాదులు లక్ష్యంగానే భారత్ దాడులు

(మొదటి తరువాయి)

ఖండించారు. భారత సైనిక దాడుల్లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు హాజరైన చిత్రాన్ని విక్రమ్ మిస్రీ ప్రదర్శించారు. శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి ప్రభుత్వ లాంఛనాలతో పౌరులకు అంత్యక్రియలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. మే 7న భారత్ జరిపిన సైనిక దాడులన్నీ జాగ్రత్తగా ఎంచుకున్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాద లక్ష్యాలపైనే అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. 'ఈ దాడుల్లో ఎవరైనా పౌరులు చనిపోతే, ఈ చిత్రం మీ అందరికీ ఎలాంటి సందేశాన్ని పంపుతుందో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది అడగాల్సిన ప్రశ్న. పౌరుల అంత్యక్రియల్లో శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి, ప్రభుత్వ గౌరవం ఇవ్వడం కూడా వింతగా ఉంది. హతమైన వ్యక్తులు ఉగ్రవాదులే. అలాంటి ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు బహుశా పాకిస్థాన్‌లో ఒక ఆచారం కావచ్చు. ఇది మాకు పెద్దగా అర్థం కాలేదు' అని అన్నారు. అలాగే మతపరమైన ప్రదేశాలపై భారత్ దాడి చేసిందన్న పాకిస్థాన్ ఆరోపణలను కూడా విక్రమ్ మిస్రి ఖండించారు. ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. కేవలం ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు సాగాయని అన్నారు. ఇకపోతే పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామన్నారు. ఈ పాక్ సైన్యం కాల్పుల్లో 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. పహల్గామ్ దాడులకు పాల్పడింది తామేనని ఆర్‌టిఎ ప్రకటించిందని, అది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని తెలిపారు. అయితే, అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. ఉగ్రవాదులతో తమక సంబంధాలు లేవని పాక్ బుకాయిస్తోందన్నారు. పాక్‌లో టెర్రరిస్టులు లేరని ఆ దేశ మంత్రి నిస్సిగ్గుగా చెబుతున్నారని.. అనేక దాడుల్లో పాక్ ప్రమేయం ఉందని చాలా సార్లు రుజువైందని వివరించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నదే పాకిస్తాన్ అన్నారు.

## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

(మొదటి తరువాయి)

విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు.

# జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా

(మొదటి తరువాయి)

బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్÷-టస్ట్రైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే టిఆర్ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరిలో హాఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు. అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను నిషేధించి పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించాలని ఓవైసీ తెలిపారు. కశ్మీరీ ప్రజలను భారత్‌కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పూంఛ్‌లో పౌరులు హత్యకు గురవడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని తెలిపారు. అలాగే ఘటనలో బాధితులను ఉగ్రవాద ఘటనల బాధితులుగా గుర్తించి, వారికి తగిన పరిహారం అందించాలని అలాగే వారి ఇళ్లను తిరిగి నిర్మించాలని.. కేంద్ర ప్రభుత్వం అందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

## 14మంది పాక్ జవాన్ల దుర్మరణం

(మొదటి తరువాయి)

ఐఈడీ పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.

వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ జవాన్లు హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై బీఎల్ఏ రిమోట్ క్రంటోల్ ఐఈడీ దాడి చేసింది. ఈ దాడిలో 12 మంది సైనికులు మరణించారు. మరణించిన సైనికుల్లో స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ తారిక్ ఇమ్రాన్, సుబేదర్ ఉమర్ షరూక్ ఉన్నారు. ఈ పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మరోచోట బీఎల్ఏ నిర్వహించిన రెండో దాడిలో ఇద్దరు పాక్ జవాన్లు మృతి చెందారు. కచ్‌లోని కులాగ్ టిగ్రామ్ ప్రాంతంలో పాక్ సైనికులను లక్ష్యంగా చేసుకుని ఐఈడీ పేలుడు బాంబులు అమర్చి ఇద్దరు సైనికులను హతమార్చారు. ఈ రెండు దాడులు తామే చేశామని బీఎల్ఏ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. అంతే కాకుండా పాక్ ఆర్మీపై బీఎల్ఏ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పాకిస్థాన్ ఆర్మీని కిరాయి ముఠాగా ప్రకటనలో తెలిపింది. కాగా.. రెండు రోజుల క్రితం కూడా బలూచిస్థానలో జరిగిన ఉగ్రదాడిలో ఏడుగురు పాక్ ఆర్మీ ప్రాణాలు కోల్పోయారు. కచ్ జిల్లాలోని మాచ్ ప్రాంతంలో పాక్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఈడీతో పేల్చేశారు. ఈ పేలుళ్లో ఏడుగురు పాక్ సైన్యం

మృతి చెందారు. అయితే ఈ దాడికి పాల్పడింది బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులుగా పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది. మరోవైపు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. లాహోర్ వాల్టన్ రోడ్‌లోని సైనిక విమానాశ్రయం వెలుపల మూడు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లను పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అయితే పేలుళ్ల నష్టంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ పేలుళ్లతో ముందస్తు చర్యల్లో భాగంగా లాహోర్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఒక్కసారిగా పేలుళ్లు సంభవించడతో జనం భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు.

# లాహోర్ ను వీడండి

(మొదటి తరువాయి)

లాహోర్‌లోని యూఎస్ ఎంబసీ సూచనలు జారీ చేసింది.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా కొనసాగుతోంది. మంగళవారం రాత్రి ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేసిన భారత సైన్యం.. తాజాగా పాక్‌లోని కీలక నగరాలపై దాడి చేస్తోంది. లాహోర్, సియాల్‌కోట్, కరాచీ, ఇస్లామాబాద్, రావల్పిండి వంటి ప్రధాన నగరాలపై డ్రోన్లతో విరుచుకుపతోంది. భారత్ దాడుల్లో పాక్ గగనతల రక్షణ వ్యవస్థలు ఇప్పటికే ధ్వంసం అయ్యాయి. ఇప్పటి వరకూ రూ.1600 కోట్ల విలువైన ఆస్తులను భారత్ ధ్వంసం చేసినట్లు సమాచారం.

## మద్యం స్కామ్ కేసులో నిందితులకు షాక్

(మొదటి తరువాయి)

సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ ముగ్గురికి మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు వచ్చారు. అయితే దీనికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున.. అక్కడ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తర్వాత ఇక్కడకు రావాలని సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు చేసింది. ఈ క్రమంలో బుధవారం ఈ ముగ్గురు నిందితులు వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణకు వచ్చింది. కానీ వీరికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది. దాంతో ఈరోజు సుప్రీం కోర్టు ముందుకు వచ్చిన ముగ్గురు నిందితులు.. హైకోర్టు నిరాకరించినందుకు తమకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని వినతి చేశారు. ఏపీ హైకోర్టులో వీరికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించినందున.. హైకోర్టులో పెండింగ్‌లో ఉండగానే సుప్రీంలో దాఖలైన ఈ పిటిషన్ నిరర్థకమైందని ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో గతంలో వేసిన పిటిషన్‌ను సవరణ అయినా చేయాలి లేదా కొత్త పిటిషన్ అన్నా దాఖలు చేయాలని.. అంతవరకు దీనిని అనుమతించవద్దని ముకుల్ రోహత్గీ చెప్పారు. రోహత్గీ వాదనలతో ఏకభవించిన కోర్టు.. గతంలో వేసిన పిటిషన్‌ను సవరించి మరో పిటిషన్‌ను దాఖలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. అయితే 13 వరకు తమను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని ముగ్గురి తరపున వాదించిన న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు.

# ఉగ్రవాద సంస్థలపై దాడిచేసే హక్కు భారత్‌కు ఉంది..

యూకే పార్లమెంట్‌లో ఎంపీ ప్రీతి పటేల్ స్పీచ్



న్యూఢిల్లీ మే 08 ప్రజా స్వేచ్ఛ
పహల్గాం లో కాల్పులకు తెగబడి అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాద సంస్థలపై దాడిచేసే హక్కు భారత్‌కు పూర్తిగా ఉందని బ్రిటన్ ఎంపీ ప్రీతి పటేల్ అన్నారు. యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంట్‌లో భారత్‌కు మద్దతుగా ఎంపీ ప్రీతి తన గళం వినిపించారు. ఆపరేషన్ సిందూర్ ను సమర్థించారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ బుధవారం తెల్లవారుజామున మెరుపు దాడులు చేసింది. ఈ దాడులపై ఎంపీ ప్రీతి పటేల్ అక్కడి హౌస్ ఆఫ్ కామన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పహల్గాం బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదుల చర్య కారణంగా భారత్‌లో ఇప్పటికే ముంబై, ఢిల్లీ దెబ్బతిన్నాయని, ఇప్పుడు ఆ జాబితాలో పహల్గాం చేరిందని అన్నారు. 'పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులను అన్యాయంగా, క్రూరంగా చంపేశారు. ఈ దాడిలో మృతిచెందిన బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఇది ఉగ్రవాద చర్య. భారత్‌లో ఉగ్రవాద చర్యల కారణంగా దెబ్బతిన్న ముంబై, న్యూఢిల్లీల జాబితాలో ఇప్పుడు పహల్గాం కూడా చేరింది. ఆత్మరక్షణ కోసం పోరాడే హక్కు భారత్‌కు ఉంది. అమాయకుల ప్రాణాలు పోవడానికి కారణమైన పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలనే భారత్ లక్ష్యంగా చేసుకుంది. యూకే, భారత్‌ల మధ్య దీర్ఘకాలిక భద్రతా సహకార ఒప్పందాలు ఉన్నాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న భారత్‌కు బ్రిటన్ ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలి' అని ఆమె పిలుపునిచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తోయిబా భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద చర్యలకు పాల్పడినట్లు చరిత్ర స్పష్టం చేస్తోందని ప్రీతి పటేల్ అన్నారు. ఆ ఉగ్రవాద సంస్థకు హమాస్‌తో సంబంధాలు ఉన్నాయని ఇటీవల నివేదికలు వెలువడినట్లు తెలిపారు. యూకే, దాని మిత్రదేశాల ప్రయోజనాలకు ముప్పు కలిగించేలా ఏ ఉగ్రవాద సంస్థలు ప్రస్తుతం పాకిస్థాన్‌లో చురుకుగా ఉన్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

## సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తగ్గించండి..

పాకిస్థాన్‌కు అమెరికా పిలుపు



న్యూఢిల్లీ మే 08 ప్రజా స్వేచ్ఛ
ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ప్రయత్నాలు మొదలుపెట్టారు. భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాకిస్థాన్ ప్రధాన మంత్రి మహమ్మద్ షెహబాజ్ షరీఫ్‌తో విడివిడిగా మాట్లాడారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ దుశ్చర్యను మార్కో రూబియోకు జైశంకర్ వివరించారు. సరిహద్దుల్లో తక్షణమే ఉద్రిక్తతలను తగ్గించాలని పాకిస్థాన్ ప్రధానికి ఆయన సూచించారు. ఇరు దేశాల మధ్య చర్చలకు మద్దతిస్తామని ఆయన తెలిపారు. రూబియోతో ఫోన్‌లో మాట్లాడిన విషయాన్ని జైశంకర్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌తో కలిసి పనిచేయడంలో అమెరికా నిబద్ధతను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. సరిహద్దు ఉగ్రవాదాన్ని వ్యతిరేకంగా పోరాటమే లక్ష్యంగా చేసుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన నొక్కిచెప్పారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెంచే ఏ ప్రయత్నాన్ని అయినా ధీటుగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. అలాగే యూరోపియన్ యూనియన్(ఈయూ) ఉపాధ్యక్షుడు కజాకల్లాస్, ఇటలీ ఉపప్రధాని, విదేశాంగ మంత్రి సైతం జైశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్ పాకిస్థాన్ మధ్య ప్రస్తుత పరిస్థితుల్ని జైశంకర్ వివరించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నట్లు వారికి తెలిపారు. ఉద్రిక్తతలకు పాల్పడితే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని స్పష్టం చేశారు.

## కేరళలో నిపా వైరస్ కేసు..

మహిళకు సోకినట్లు నిర్ధారణ




తిరువనంతపురం మే 08 ప్రజా స్వేచ్ఛ
కేరళలో నిపా వైరస్ కేసు వెలుగులోకి వచ్చింది. ఒక మహిళకు ఈ వైరస్ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. ఆమె చికిత్స పొందుతున్నదని ఆ రాష్ట్ర ఆరోగ్య అధికారులు తెలిపారు. మలప్పురం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వాలంచెరికి చెందిన ఒక మహిళకు నిపా వైరస్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ ఈ విషయం తెలిపారు. పెరింతలమన్నలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. కాగా, ఆ మహిళ గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నదని ఆరోగ్య అధికారులు తెలిపారు. దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించాయని చెప్పారు. నిపా ఇన్ఫెక్షన్‌గా అనుమానించి నమూనాలను సేకరించినట్లు తెలిపారు. పూణేలోని వైరాలజీ ప్రయోగశాలకు పంపినట్లు వివరించారు. దీంతో నిపా ఇన్ఫెక్షన్ కేసుగా నిర్ధారణ అయ్యిందని ఆరోగ్య అధికారులు వెల్లడించారు.

## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

ఆర్మీకి మంత్రి ఉత్తమ్ అభినందనలు



సూర్యాపేట, మే 08 ప్రజా స్వేచ్ఛ
జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులకు భారీత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థించారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్థవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. గురువారంకోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ-హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు.

## భారత్, బంగ్లాదేశ్ సరిహద్దులో అనుమానాస్పద డ్రోన్ సంచారం



గౌహతి మే 08 ప్రజా స్వేచ్ఛ
భారత్, బంగ్లాదేశ్ సరిహద్దులో అనుమానాస్పద డ్రోన్ సంచరించింది. చైనా తయారీ డ్రోన్ కలకలం రేపింది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించారు. ఆ డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దు దాటి వచ్చినట్లు అనుమానిస్తున్నారు. అస్సాంలోని శ్రీభూమి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం సాయంత్రం భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలోని చోరాకురి ప్రాంతంలో అనుమానాస్పద డ్రోన్ సంచరించింది. ఒక ఇంటి పైభాగంలో ఎగురుతున్న నల్ల రంగు డ్రోన్‌ను గుర్తించిన స్థానికులు ఆందోళన చెందారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, పోలీసులు వెంటనే స్పందించారు. అక్కడకు చేరుకుని ఆ డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మేడ్ ఇన్ చైనా అని డ్రోన్‌పై ఉన్నట్లు గుర్తించారు. దేశ సరిహద్దు దాటి వచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న చైనా డ్రోన్‌ను విశ్లేషిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమైన తరుణంలో ఈ సంఘటన జరుగడం కలకలం రేపింది.

## భారత్ దెబ్బ..

జైషే చీఫ్ సోదరుడు, ఐసీ-814 హైజాక్ సూత్రధారి అబ్దుల్ రవూఫ్ మృతి



న్యూఢిల్లీ మే 08 ప్రజా స్వేచ్ఛ
పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ విజయవంతంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది దేశం పాక్‌కు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేపట్టిన ఈ దాడులతో జైషే మహ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మౌలానా మసూద్ అజార్ కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పటికే అజార్ కుటుంబం మొత్తం హతమైన విషయం తెలిసిందే. తాజాగా ఆయన సోదరుడు, ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్ సైతం ప్రాణాలు కోల్పోయారు. భారత్ దాడుల్లో బహవల్‌పూర్ లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు, నలుగురు సహాయకులు ప్రాణాలు కోల్పోయారు. జైషే చీఫ్ ప్రాణాలతోనే ఉన్నట్లు తెలిసింది. భారత్ జరిపిన దాడిలో తన కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయినట్లు మసూదే స్వయంగా వెల్లడించారు. తాజాగా అతడి సోదరుడు రవూఫ్ అస్గర్ కూడా మరణించారు. రవూఫ్ అస్గర్ పలు ఉగ్రదాడుల్లో కీలక నిందితుడు. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ-814 హైజాక్ సూత్రధారి. అతడి మాస్టర్‌మైండ్స్‌తో ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు తరలించారు. అనంతరం భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. ఇక్కడి జైళ్లలో ఉన్న ఉగ్రనాయకులు మసూద్ అజహర్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్‌ను విడిపించుకొని తీసుకెళ్లారు. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్టు డేనియల్ పెర్ల్ హత్యలో కూడా ఇతడి పాత్ర ఉంది. అంతేకాదు భారత్‌లో జరిగిన పలు ఉగ్రదాడుల వెనుక ఇతడి హస్తం ఉంది. 2001లో జరిగిన పార్లమెంట్‌పై దాడి, 2016లో పఠాన్ కోట్ దాడి, 2019లో పుల్వామా వంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ ప్రమేయం ఉంది.

## మూడు పాక్ ఫైటర్ జెట్లను కూల్చివేసిన భారత సైన్యం!



న్యూఢిల్లీ మే 08 ప్రజా స్వేచ్ఛ
ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గురువారం రాత్రి సత్వారీ, సాంబా, ఆర్ఎస్ పురా, ఆర్నియా సెక్టార్లలో పాక్ క్షిపణి దాడులకు ప్రయోగించింది. అయితే పాక్ దాడులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. పాకిస్థాన్ ప్రయోగించిన ఎనిమిది మిస్సైల్స్‌ను విరోచితంగా కూల్చివేసింది. అలాగే రాజస్థాన్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని కూడా కూల్చివేసినట్లు తెలుస్తోంది. వీటితో పాటు రెండు జేఎఫ్17 యుద్ధ విమానాలను సైతం కూల్చివేసిందని సమాచారం. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సరిహద్దు గ్రామాల ప్రజలను సైరన్లతో భారత సైన్యం అప్రమత్తం చేసింది. ప్రజలంతా తమ నివాసాల్లోనే ఉండాలని భారత సైన్యం హెచ్చరించింది. అఖ్నూర్, కిశ్వార్, సాంబా సెక్టార్లలో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలివేశారు. అలాగే ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. బ్లాక్ అవుట్ పాటిస్తున్నారు.

## జై శంకర్‌తో సౌదీ,ఇరాన్ మంత్రుల భేటీ



న్యూఢిల్లీ మే 08 ప్రజా స్వేచ్ఛ
'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైన గంటల వ్యవధిలోనే సౌదీ అరేబియా, ఇరాన్ మంత్రులు ఢిల్లీకి రావడం, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. బుధవారం రాత్రే ఢిల్లీ చేరుకున్న సౌదీ అరేబియా విదేశాంగ శాఖ సహాయ మంత్రి అదెల్-జుబేదర్ గురువారం ఉదయం జైశంకర్‌తో భేటీయ్యారు. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని జుబేదర్‌కు వివరించినట్లు జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి కూడా జైశంకర్‌తో గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు సమావేశమయ్యారు.

## ఇండియన్ ఆర్మీకి చిక్కిన పాకిస్థాన్ పైలట్!

న్యూఢిల్లీ మే 08 ప్రజా స్వేచ్ఛ
ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో దాడులకు దిగిన పాకిస్థాన్‌కు ఇండియన్ ఆర్మీ ధీటుగా బదులిస్తోంది. పాకిస్థాన్ ప్రయోగించిన ఎనిమిది డ్రోన్లు, మిస్సైల్స్‌ను కూల్చివేసింది. అలాగే పఠాన్‌కోట్ సెక్టార్‌లో పాకిస్థాన్‌కు చెందిన మూడు ఫైటర్ జెట్లను కూల్చివేసింది. వీటిలో ఎఫ్ 16, రెండు జేఎఫ్-17 యుద్ధ విమానాలు ఉన్నాయి. వీటిలో ఎఫ్ 16లో ఉన్న పాకిస్థాన్ పైలట్‌ను భారత సైన్యం అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే జలంధర్‌లో పాక్ డ్రోన్లను భారత రక్షణ వ్యవస్థను సమర్థవంతంగా అడ్డుకుంది. కాగా, పాకిస్థాన్ దాడులను భారత రక్షణ శాఖ అధికారికంగా ధ్రువీకరించింది. జమ్మూ, పఠాన్‌కోట్, ఉధమ్‌పూర్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడిందని వెల్లడించింది. డ్రోన్లు, మిస్సైల్‌తో ఈ దాడులకు తెగబడిందని చెప్పింది. మార్గదర్శకాల ప్రకారం ధీటుగా తిప్పికొడుతున్నామని స్పష్టం చేసింది. ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని స్పష్టం చేసింది. దేశ ప్రజల రక్షణ, సమగ్రతను కాపాడేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు వెల్లడించింది.

# సంపాదకీయం

## నేరస్తులెవరు బాధితులెవరు

రష్యా గీఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్ళు ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాటలు వింటూంటే త్వరలోనే యుద్ధం ఆగుతుందని ఒకసారి, మరింత సాగుతుందని మరోసారి అనిపిస్తూ ఉంటుంది. ఈ విషాద నాటకంలో పాత్రధారులు తక్కువేం లేరు. అమెరికా, మిగతా నాటో దేశాలు, రష్యా – ఉక్రెయిన్ దేశాల పాలకులు ప్రధానం. ఈ యుద్ధంలో ఇరు దేశాల ప్రజలూ, సైనికులూ బాధితులు. మరి, నేరగాళ్లెవరు? వీరిలో ఎవరెక్కువ నేరగాళ్లో చూద్దాం. 1991లో సోవియట్ యూనియన్ కుప్పకూలింది. అమెరికా ఏకఛత్రాధిపత్యానికి మార్గం సుగమమైంది. అది రెండు జర్మనీలూ కలిసిపోతున్న సందర్భం. ఒక జర్మనీ వార్సా (సోవియట్) కూటమిలోనూ, రెండోది, నాటో (అమెరికా) కూటమిలోనూ ఉన్నాయి. ఆ రెండూ కలిసిపోయి నాటో కూటమికి వచ్చేస్తే నాటో ఇక తూర్పు వైపుకి "ఒక్క అంగుళం కూడా విస్తరించదు" అని ఆనాటి అమెరికా అధ్యక్షుడు బుష్(పెద్ద)... గర్బచోవ్‌కి హామీ ఇచ్చాడు. ఆయన ఒప్పుకున్నాడు. తర్వాత నాలుగేళ్లకి వార్సా కూటమి రద్దయింది. కనుక నాటో కూటమిని కూడా రద్దు చేయండన్న డిమాండ్ రష్యా నుంచే కాక, పశ్చిమ ప్రపంచంలో ప్రముఖుల నుంచి కూడా వచ్చింది.నాటో%–% ఒక సైనిక కూటమి. అందులోని ఒక దేశం మరో బయటి దేశంతో కయ్యానికి దిగితే, మొత్తం నాటో దేశాలన్నీ ఆ బయటి దేశం మీద దాడికి పాల్పడవచ్చు. అటువంటప్పుడు నాటోలో చేరాలనుకోవడం సింపుల్‌గా ఎవరిష్టం వాళ్లది అనవచ్చా? గత ఎనభై ఏళ్ల చరిత్రలో జరిగిన వందలాది యుద్ధాలలో 90 శాతం యుద్ధాలు అమెరికా ప్రమేయంతో జరిగినవే. అమెరికా ఉందంటే, దానితోపాటు తోకల్లా నాటో దేశాలూ ఉంటాయి. అమెరికా అన్ని యుద్ధాలూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే చేస్తున్నా అంటుంది. అది ప్రజాతంత్రయుతంగానో లేదా విప్లవం ద్వారానో ఏర్పడిన ప్రభుత్వాల్ని కూల్చి, నియంతల్ని నిలిపిన ఘటనలు కొల్లలు. అయినా తాను గొప్ప ప్రజాతంత్రవాదినే అని బుకాయిస్తుంది అమెరికా. తూర్పు వైపు ఒక్క అంగుళం కూడా జరగం, అన్న హామీ 1999లోనే గాలిలో కలిసిపోయింది. ఆ ఏడాది... పోలెండు, హంగరీ, చెక్ రిపబ్లిక్‌నీ నాటోలో చేర్చుకొన్నారు. రష్యా గోల చేసింది. నాటో లెక్క చేయలేదు. నాటో విస్తరణ తప్పని పశ్చిమ దేశాల ప్రముఖులూ చెప్పారు. ఇది 'విషాదకరమైన పొరబాటు' అని పశ్చిమ దేశాలకి చెందిన 50 మంది విదేశాంగ విధాన నిపుణులు బిల్ క్లింటన్‌కి చేసిన విజ్ఞప్తిలో హెచ్చరించారు. నాటో ఖాతరు చేయలేదు. తర్వాత 2004%–%09 మధ్య, బల్గేరియా, రుమేనియా, లాత్వియా, ఇస్తోనియా, స్లావోనియా, లిథువేనియా, క్రోవేషియానీ నాటో చేర్చుకొంది. ఇదంతా రష్యాపై ఒత్తిడి పెంచడానికి తప్ప, వేరే కారణమే కనిపించదు. మళ్లీ రష్యా మొత్తుకుంది. నాటో ఖాతరు చెయ్యలేదు. 2017%–%20లలో మాంటెనెగ్రో, నార్త్ మాసిడోనియా దేశాలనీ అది చేర్చుకొంది. ఆ రెండూ కూడా రష్యాకి అతి సమీపంగా ఉన్న దేశాలే. ఇదంతా రష్యా చుట్టూ కమ్ముకురావడమే.యూరపు దేశాలనిగానీ, అమెరికానిగానీ రష్యా రెచ్చగొట్టిన దాఖలాలేమీ లేవు... నాటో విస్తరణకి నిరసన చెప్పడం తప్ప. అయినా 2021లో మరో అరడజను దేశాలను నాటోలో చేర్చుకోవచ్చన్న వార్తలు వచ్చాయి. అవి%–% బోస్నియా, హెర్జెగోవ్నా, జార్జియా, ఉక్రెయిన్, ఫిన్లాండు, స్వీడన్, సెర్బియా. ఈ దశలో యూరప్, అమెరికాలకి చెందిన ప్రముఖులు మరోసారి నాటో విస్తరణని తప్పుబట్టారు. ఇక్కడ స్పష్టంగా రష్యా బాధితురాలు. అమెరికా, ఇంగ్లండు, ఫ్రాన్సు, జర్మనీ లాంటి దేశాలన్నీ అకారణంగా రష్యాని నాశనం చెయ్యాలనుకుంటున్నాయి. బ్యెడన్ అధ్యక్షుడిగా ఉన్నంతవరకూ అమెరికా వైఖరి కొంతవరకు మనకి అర్థమవుతుంది. ప్రపంచంలో తన రౌడీయిజాన్ని అడ్డుకోగలిగిన సైనిక శక్తి ఇప్పటికీ రష్యాకి ఉంది. అందుకే రష్యా అంటే, అమెరికాకు అంతులేని చికాకు. మరి యూరప్ దేశాలకి రష్యా పట్ల అంత ద్వేషం ఎందుకుండాలో మాత్రం మనకి అర్థంకాదు. మొత్తం మీద బ్యెడన్, స్టార్మర్ లాంటివాళ్లు బ్యెటికి చెప్పిన కారణం ఏమంటే, పుతిన్ ఒక నియంత, దుర్మార్గుడు. కాబట్టి అతను పోవాలి. అక్కడికేదో అమెరికాకీ, దాని ఉపగ్రహాలకీ నియంతలంటే ద్వేషం అన్నట్టుగా. రష్యాలో పుతిన్‌ని వ్యతిరేకిస్తున్న ప్రధాన పార్టీ కమ్యూనిస్టు పార్టీ. అమెరికా పాలకుల సాకులను చూస్తే వారు కొంపదీసి రష్యాలో పుతిన్‌ని కూలదోసి కమ్యూనిస్టుల్ని గద్దెనెక్కిస్తారేమో అనిపిస్తుంది. రష్యా వైపు నుంచి చూద్దాం. 2021 వరకూ రష్యా చుట్టూ నాటో ఎలా కమ్ముకొస్తోందో చూశాం. అంతిమంగా, తాను నాటోకి దాసోహం అనే దాకా దాని విస్తరణ ఆగదు అని రష్యాకి అర్థం కాదా? ఇక ఇప్పుడు కూడా యుద్ధాన్ని వాయిదా వెయ్యడమంటే, భవిష్యత్తులో తాను కాళ్లూ చేతులూ కదపలేని స్థితిలో యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని అర్థం కాదా? అందుకే, రష్యా 2022 ఫిబ్రవరిలో యుద్ధభేరి మోగించింది. పుతిన్ స్థానంలో ఎవరున్నా ఈ నిర్ణయం తీసుకోక తప్పదు. యుద్ధం మొదలుకాగానే, విదేశీ బ్యాంకుల్లో ఉన్న రష్యా డబ్బుల్ని స్తంభింపజేశారు. అది మూడు వందల బిలియన్ డాలర్లు. దానిపై వచ్చే వడ్డీని నాటో దేశాలు వాడేసుకుంటున్నాయి. ఇది ఏ రకమైన వాణిజ్య నీతో తెలియదు. అంతులేనన్ని ఆర్థిక ఆంక్షల్ని రష్యాపై వారు రుద్దారు. ఆనాడు అమెరికా నాయకత్వాన యూరపు దేశాలు ఉక్రెయిన్‌లో పన్నిన కుట్రలన్నీ, ఇప్పుడు ఒక్కొక్కటీ బయట పడుతున్నాయి. అక్కడ 2009లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో యెనుకోవిచ్ గెలిచాడు. అతని మొగ్గు రష్యా వైపు ఉన్నా, విధానాల పరంగా తటస్థ వైఖరి అనుసరించాడు. 2014లో వేలాదిగా ప్రజలు అతని పాలనపై తిరగబడ్డారు. యెనుకోవిచ్ రష్యా పారిపోయాడు. ఆ తర్వాత పరొషెంకో అనే నాటో అనుకూలుడు అధ్యక్షుడయ్యాడు. ఇక్కడే ఒక మతలబు ఉంది. ఆనాటి ఉక్రెయిన్ ప్రజలు వారంతటవారే స్వచ్ఛందంగా తిరగబడలేదని ఇటీవల తెలిసింది. మచ్చుకి... జెఫ్రీ సాక్స్ అనే అమెరికా ఆర్థిక నిపుణుడు సరిగ్గా ఆ సమయానికి ఉక్రెయిన్‌కి ఆర్థిక సలహాదారుగా వచ్చాడు. వేల సంఖ్యలో జనం పోటెత్తిన 'మైదాన్'కి వెళ్లాడు. అమెరికా అధికారులు ఆ తిరుగుబాటుని ఆర్గనైజ్ చేసిన ముఠాలకి డబ్బులు పంచడం స్వయంగా చూశాడు. వారిలో నియో నాజీలు కొల్లలుగా ఉన్నారు. వారే అల్లర్లు సృష్టించి, జనాన్ని విచ్చలవిడిగా చంపారు. అదే ఇటీవల జెఫ్రీ సాక్స్ బయటపెట్టాడు. ఆ సంగతినే అప్పుడు రష్యా మొత్తుకున్నా ఎవరూ పట్టించుకోలేదు. ఇటీవల ట్రంప్ దూత విట్కాఫ్... రష్యాకి వ్యతిరేకంగా ప్రచారం కోసమూ, రష్యాను రెచ్చగొట్టడానికీ 2014లో, అమెరికా ఐదు బిలియన్ డాలర్లు ఖర్చుపెట్టింది అంటున్నాడు. పరొషెంకో అధ్యక్షుడయ్యాక ఉక్రెయిన్ తూర్పున డాన్‌బాస్ ప్రాంతంలో జనాన్ని టెర్రరిస్టులు అని ముద్రవేసి ఊచకోత కోశారు. అక్కడ ఎక్కువమంది సోవియట్ కాలంలో ఉక్రెయిన్‌లో స్థిరపడిన రష్యన్లు. 2019లో అధికారానికి వచ్చాక, జెలెన్‌స్కీ కూడా ఆ పనే చేశాడు. అక్కడ రష్యన్ భాషపై ఆంక్షలు పెట్టాడు.

# పివోకే స్వాధీనంతో పాక్‌కు బుద్ధి చెప్పాలి !




ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్ధిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్ధిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ధి చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ధి చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు.ఇకపోతే పాక్కు దారికి తేవాలంటే శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ధ ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్ధంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్ధిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్ సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది.హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి.

# నిరంతర అప్రమత్తత, సన్నద్ధత అవశ్యం

**–శాఖల సమన్వయంపై ప్రధాని మోడీ సమీక్ష**

**న్యూఢిల్లీ మే 08 ప్రజా స్వేచ్ఛ**
జాతీయ భద్రతకు సంబంధించి ఇటీవల కొనసాగుతున్న పరిణామాల నేపథ్యంలో వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని, దేశ సన్నద్ధతను సమీక్షించేందుకు కేంద్ర కార్యదర్శులతో ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దేశం చాలా సున్నితమైన దశలో పయనిస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా వుండడం, వ్యవస్థాగతంగా సమన్వయం, సహకారం పెంపొందించుకోవడం, స్పష్టమైన కమ్యూనికేషన్ యంత్రాంగాలు వుండాల్సిన అవసరాన్ని ప్రధాని నొక్కి చెప్పారు. జాతీయ భద్రత, కార్యాచరణ సంసిద్ధత, పౌరుల భద్రతకు హామీ కల్పించడంలో కేంద్రం అచంచలమైన నిబద్ధతతో వుందని ఆయన పునరుద్ఘాటించారు. పహల్గాం ఉగ్ర దాడి అందుకు బుధవారం భారత సాయుధ బలగాలు జరిపిన ప్రతీకార దాడుల నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం జరిగింది. ఇంకా కొనసాగుతున్న ఆపరేషన్ సిందూర్ కింద నిఘా కార్యకలాపాలను, సన్నద్ధతను భద్రతా సంస్థలు ఉధృతం చేశాయి. అత్యవసర పరిస్థితుల్లో స్పందించడానికి తగిన విధంగా అన్ని మంత్రిత్వ శాఖలు పూర్తి సంసిద్ధంగా వున్నాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఘర్షణలకు సంబంధించి



కార్యాచరణ చేపట్టాల్సిన అంశాలను మంత్రిత్వశాఖలు గుర్తించాయని ఆ ప్రకటన పేర్కొంది. ఇందుకు అనుగుణంగా వ్యవస్థాగత క్రమం కొనసాగుతోందని తెలిపింది. పౌర రక్షణ యంత్రాంగాలను బలోపేతం చేయడం, తప్పుడు సమాచారాన్ని, బూటకపు వార్తలను తిప్పికొట్టడం, కీలకమైన మౌలిక వసతులను కాపాడుకోవడంతో సహా పలు అంశాలను ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వాలతో, కిందిస్థాయి స ంస్థలతో కలిసి సన్నిహిత సమన్వయంతో పనిచేయాల్సిందిగా శాఖలన్నింటికీ సూచించారు. అన్ని శాఖలు, విభాగాల మధ్య ఎలాంటి హద్దుల్లేని సహకారం వుండాల్సిన ప్రాముఖ్యతను ప్రధాని నొక్కి చెప్పారు. అప్పుడే నిర్వహణాపరమైన సంసిద్ధత కొనసాగుతుందని అన్నారు. తమ తమ శాఖలు లేదా విభాగాల పనితీరును ఎప్పటికప్పుడు కూలంకషంగా సమీక్షించుకోవాల్సిందిగా కార్యదర్శులను ఆదేశించారు. అంతర్గత కమ్యూనికేషన్ వ్యవస్థ అత్యంత బలంగా వుండాలని కోరారు. అత్యవసర సమయాల్లో అత్యంత వేగంగా ప్రతిస్పందించేలా వుండాలన్నారు. కాగా ప్రస్తుతం దేశంలో నెలకొన్న భద్రతా పరిస్థితుల నేపథ్యంలో తమ తమ ప్రణాళికల గురించి, తమ సన్నద్ధత గురించి కార్యదర్శులు కూడా వివరించారు. ఈ సమావేశానికి కేబినెట్ కార్యదర్శి, ప్రధానమంత్రి కార్యాలయానికి చెందిన సీనియర్ అధికారులు, రక్షణ, హోం, విదేశాంగ, సమాచార, ప్రసార శాఖ, విద్యుత్, ఆరోగ్యం, టెలికమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖలకు చెందిన కార్యదర్శులు హాజరయ్యారు.

# దేశ సమగ్రతను కాపాడేందుకు సిద్ధంగా ఉన్నాం..

**–పాక్ దాడులపై భారత రక్షణ శాఖ ప్రకటన**

**న్యూఢిల్లీ మే 08 ప్రజా స్వేచ్ఛ**
పాకిస్థాన్ దాడులపై భారత రక్షణ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. జమ్మూ, పఠాన్‌కోట్, ఉధమ్‌పూర్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడిందని వెల్లడించింది. డ్రోన్లు, మిస్సైల్‌తో ఈ దాడులకు తెగబడిందని చెప్పింది. మార్గదర్శకాల ప్రకారం ధీటుగా తిప్పికొడుతున్నామని స్పష్టం చేసింది.ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని స్పష్టం చేసింది. దేశ ప్రజల రక్షణ, సమగ్రతను కాపాడేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు వెల్లడించింది. కాగా, గురువారం రాత్రి సత్వారీ, సాంబా, ఆర్ఎస్ పురా, ఆర్నియా సెక్టార్లలో పాక్ క్షిపణి దాడులకు ప్రయోగించింది. అయితే పాక్ దాడులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. పాకిస్థాన్ ప్రయోగించిన ఎనిమిది మిస్సైల్స్‌ను విరోచితంగా కూల్చివేసింది. అలాగే రాజస్థాన్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్–15 యుద్ధవిమానాన్ని కూడా కూల్చివేసినట్లు తెలుస్తోంది. వీటితో పాటు రెండు జేఎఫ్17 యుద్ధ విమానాలను సైతం కూల్చివేసిందని సమాచారం.

# పార్టీలు..సిద్ధాంతాలు వేరైనా..
## దేశం కోసం ఒక్కటవుతాం




- -మనవైపు కన్నెత్తి చూసిన వారికి భూమిపై నూకలు చెల్లుతారు
- జాతీయ సంఘీభావ ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్(ప్రజా స్వేచ్ఛ మే 08**

రాజకీయ పార్టీలు.. వాటి సిద్ధాంతాలు వేరైనా దేశ రక్షణ కోసం అందరం ఒక్కటవుదామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశం వైపు కన్నెత్తి చూస్తే వారికి భూమిపై నూకలు చెల్లుతాయని హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో 26 మంది భారతీయులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తు చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయం ముందున్న రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి నెక్లెస్‌రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, డీజీపీ రవి గుప్తా



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ర్యాలీలో అగ్రభాగాన నడిచారు. ఈ సందర్భంగా 'జై జవాన్, జై హింద్, వందేమాతరం' నినాదాలతో మార్మోగాయి. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి చిత్రపటాలకు సీఎం పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గత కొంత కాలంగా ఉగ్రవాదులు దేశ సరిహద్దుల్లోకి చొచ్చుకుని వస్తున్నారని తెలిపారు. పాకిస్తాన్ ప్రోత్సాహంతో భారతీయ పౌరులను మట్టుపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. మన అమ్మలు, అక్కలు, చెలెళ్ల నొదుటి సింధురాన్ని తూడ్చేశారని వాపోయారు. భారతీయులపై దాడి చేశామంటూ ఉగ్రవాదులు విర్రవీగారని తెలిపారు. 140 కోట్ల భారతీయుల పక్షాన భారత సైన్యం వారికి గుణపాఠం చెప్పిందన్నారు. దేశ సార్వభౌమాధికారంపై ఎవరూ దాడి చేసినా వదలబోమని హెచ్చరించారు. శాంతియుత మార్గం ద్వారానే మహాత్మగాంధీ నాయకత్వంలో బ్రిటిష్ ప్రభుత్వం నుంచి దేశానికి విముక్తి లభించిందన్నారు.అయితే శాంతికాముకులైన భారతీయులు దాడి చేసినా ఊరుకుంటారని భావించొద్దని హెచ్చరించారు. దేశంపై దాడి జరిగితే భారతీయులు గొప్ప స్ఫూర్తిని ప్రదర్శిస్తారని చెప్పారు. భారతీయుల శాంతి స్వభావాన్ని చేతగానితనంగా భావించొద్దంటూ పాకిస్తాన్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్‌తోపాటు టీపీసీసీ అధికార ప్రతినిధి కృష్ణతేజ, సచివాలయ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన ఉద్యోగులు, ఆర్మీ మాజీ అధికారులు, మాజీ సైనికులు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

# దేశ ప్రతిష్ట కు భంగం కలుగ చేస్తే ఉపేక్షించేది లేదు..



**మెదక్ జిల్లా-మే ప్రజా స్వేచ్ఛ మే 08**

భారత దేశ ప్రతిష్టకు భంగం కలుగచేస్తే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని మెదక్ ఎం పి రఘునందన్ రావు అన్నారు. నిన్నటి రోజు నమస్తే తెలంగాణ ఈ పేపర్ లో వచ్చిన వార్త మన దేశ ప్రతిష్టకు భంగం కలిగించేలా వున్నాయన్నారు . భారత్ కి చెందిన 5 యుద్ధ విమానాలను పాకిస్థాన్ కూల్చివేసిందని తప్పుడు వార్తలు రాసిన పత్రిక ఎడిటర్ మరియు యాజమాన్యం మీద కేసు నమోదు చేయాలని మెదక్ ఎస్ పి కి మెదక్ జిల్లా నాయకులచే ఎంపీ లెటర్ పాడ్ పిర్యాదును పంపారు. అట్టి పిర్యాదును బిజెపి మెదక్ జిల్లా నాయకులు గడ్డం శ్రీనివాస్ , కాశీనాథ్ , రమేష్ గౌడ్ , నాయిని ప్రసాద్ , సతీష్ , శివ మొదలగువారు మెదక్ ఎస్ పి కి ఇచ్చి కేసు నమోదు చేయాలన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు**



**మణుగూరు మే ప్రజా స్వేచ్ఛ మే 08**

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింతగా దూకుడుగా అమలు చేస్తున్నది. సీఐటీయూ జిల్లా నాయకులు సత్తనపల్లి సాంబశివరావు మాట్లాడుతూ. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోళ్లను ముందుకు తీసుకువచ్చింది వీటికి వ్యతిరేకంగా గత ఐదువేల కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోళ్లను అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా ఇప్పుడు వాటిని అమలు చేసే కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తుందని. 20 25. 26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసింది. సామాజిక సంక్షేమనుకు కోతలు పెట్టింది. సామాన్యులపై భారాలు మోపి కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు వేల కోట్లు రాయితులు ప్రకటించింది భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాల స్వాతంత్ర ఫెడరేషన్లు మే 24 దేశాలతో సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించినాయని, ఇందుకు గ్రామపంచాయతీ కార్మికులు హక్కుల్లో భాగంగా స్థానిక ఎంపీఓ కి సమ్మె నోటీసులు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ నాయకులు రంగా సదానందం వీరన్న లక్ష్మయ్య పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు




**కొత్తగూడెం ప్రజా స్వేచ్ఛ మే 08**

కొత్తగూడెం భూగర్భ జలాల పరిరక్షణకు భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రతి శాఖ వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రీజినల్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ, "ఇంకుడు గుంతలు భవిష్యత్ తరాలకు నీటి వనరుల రక్షణకు శ్రీరామరక్షలా పనిచేస్తాయి" అన్నారు. ఎస్‌బిఐ రుద్రాంపూర్ బ్రాంచ్‌లో నిర్వహించిన ఇంకుడు గుంత తవ్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఈశ్వర్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, హెచ్.ఆర్.మేనేజర్ రాములు తదితర బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీళ్ల కోసం నిరసన

- కాళీ బిందెలతో రోడ్డెక్కిన ఇందిరమ్మ కాలనీ వాసులు
- 20 రోజులుగా లాల్ గడి లో నీటి సమస్య
- సమయం కావాలంటున్న పంచాయతీ అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రజా స్వేచ్ఛ మే 08**

వెంటాడుతున్న నీటి కటకట ఇందిరమ్మ కాలనీ వాసులను ఉక్కిరి బిక్కిరి చేసింది. నల్లా నీళ్లు రాక త్యాంకర్లతో నీళ్లు కొనలేక పడుతున్న ఆవేశం కట్టలు తెంచుకుంది. కదం తొక్కిన ఇందిరమ్మ కాలనీ వాసులు కాళీ బిందెలతో రోడ్డెక్కారు. ఈపనికి మాలిన ప్రభుత్వం పాడుగాను అంటు నినాదలు చేస్తూ తీవ్రస్తాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ ప్రజలది దీన పరిస్థితి. గత 20 రోజులుగా మంచి( నల్లా) నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులను ఎదురకొంటున్న కాలనీ వాసులు



గురువారం కదం తొక్కారు. కాళీ బిందెలతో గ్రామ పంచాయతీ ముందు నిరసన చేపట్టారు. ప్రభుత్వం, అధికారుల పాలనపై తీవ్రస్తాయి లో ద్వాజామెతారు. ఏ గ్రామంలో లేని నీటి సమస్య లాల్ గడి మలక్ పేట్ గ్రామంలోనే ఎందుకు వస్తుందని గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డిని గ్రామస్తులు నిలదీశారు. మిషిన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ గ్రామంలో నీటి సమస్య తలెత్తుతుందని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుండి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల కాలనీకి నీటి సమస్య ఉందన్నారు. దాదాపు 20 రోజులగా నీళ్ల సమస్య ఉందనన్నారు. నీటి సమస్యను వివరిస్తే రోజుకో త్యాంకర్ కాలనీ మొత్తానికి పంపి చేతులు దులుపు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు, ట్యాక్సులు కట్టకపోతే నల్లా కనెక్షన్ లు కట్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తారని, నెల రోజుల నుండి నీరు సరిగా రావడం లేదని ఫిర్యాదు చేస్తే పట్టించుకునే వారే లేరని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. తమకు నీటి సమస్య పరిష్కరించకుంటే ఎంతదూరమైన పోయి ధర్నా చేస్తామని హెచ్చరించారు. నిరసన విషయం తెలుకుని వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి రావాల్సిన నీళ్లు సరిగా రావడం లేదని, వచ్చిన నీళ్లనే సర్దుబాటు చేస్తున్నామని హామీ ఇవ్వడం నిరసన విరమించారు.

# బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత




**గోపాల్ పేట్ ప్రజా స్వేచ్ఛ మే 08**

మండల పరిధిలోని కేశంపేట పాత తండా గ్రామానికి చెందిన ఆంగోత్ రాజు అనే వ్యక్తి తన సెల్ ఫోన్ ను ఏప్రిల్ నెలలో పోగొట్టుకున్నాడు అతడు గోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ లో తన సెల్ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేశాడు. ఆ ఫోన్ ను సిఈఐఆర్ అనే సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోలీసులు సెల్ ఫోన్ ను గుర్తించారు. గురువారం బాధితునికి సెల్ ఫోన్ ను అప్పగించినట్లు గోపాల్ పేట్ ఎస్సై నరేష్ తెలిపారు.

# గొంగిడి మహేందర్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



**యాదాద్రి భువనగిరి, ప్రజా స్వేచ్ఛ మే 08**

గుండాల మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ డిస్కబ్ వైస్ చైర్మన్ ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా మండల పార్టీ ఆఫీసు నందు మండల అధ్యక్షులు ఎండి ఖలీల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు ముచ్వల శ్రీనివాస్ కోలుకొండ రాములు వంగాల మల్లేష్ మద్దుల బాలిరెడ్డి మచ్చ చెన్నారెడ్డి అట్ల నర్సిరెడ్డి గిరి కత్తుల శ్రీనివాస్ నాగెల్లి రమేష్ తదితర సీనియర్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు...

**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ మే 08**

రాష్ట్ర రావాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకార్ గౌడ్ 58వ జన్మదిన వేడుకలు గురువారం మంత్రి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు పోలాగొని శ్రావణ్ కుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉప్పల్ నియోజకవర్గం ధంతూరి శ్రీనివాస్ గౌడ్ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని వారి సేవలు ప్రజలకు మరింతగా చేరువ కావాలని ఆకాంక్షించారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

-కనీస వేతనం ఇవ్వాలని మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనండి

-ఘట్ కేసర్ మున్సిపల్ ఆఫీసులో సమ్మె నోటీసు ఇచ్చిన సీఐటీయూ నేతలు పిలుపు

**ప్రజా స్వేచ్ఛ 08 ఘట్కేసర్ ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కనీస వేతనం అమలు చేయాలని కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ మే20న దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మె లో కార్మికులు ఉద్యోగులు ప్రజలు భాగస్వాములు కావాలని సీఐటీయూ సీనియర్ నాయకులు చింతల యాదయ్య,మండల కార్యదర్శి ఎన్ సబిత లు పిలుపునిచ్చారు గురువారం ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో కలిసి వారు సమ్మె నోటీసు సమర్పించారు అనంతరం చింతల యాదయ్య ఎన్ సబిత లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులలకు కనీస ప్రాథమిక హక్కులు కూడా లేకుండా చేస్తుందని చెప్పారు రాజ్యాంగబద్ధంగా కల్పించబడ్డ హక్కులను కాలరాస్తున్నారని 100 ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర మతోన్మాద బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి దాని స్థానంలో నాలుగు లేబర్



కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ దిగ్గజాలకు దాచిపెడుతుందని విమర్శించారు తక్షణమే లేబర్ కోడ్ లు రద్దు చేయాలన్నారు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం కార్మికుడి కనీస వేతనం 26,400 ఇవ్వాలని తీర్పునిచ్చిందని కానీ పాలకులు ఏ మాత్రం పట్టించుకోకుండా వెట్టిచాకిరి బానిసగిరి చేయించుకుంటున్నారని విమర్శించారు ఘట్కేసర్ మండల పరిధిలోని విలీన గ్రామాల మునిసిపల్ కార్మికుల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని కార్మికులు కుటుంబాల పోషణ భారంగా మారిందని తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్మికులు కర్షకులు దేశ ప్రజలందరి హక్కులు ప్రతిబింబించే విధంగా ఉంటుందన్నారు కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమ్మె తిరుగుబాటు బావుట ఎగురవేస్తుందన్నారు కార్మికులు ఉద్యోగులు ప్రజలు మే 20 సార్వత్రిక సమ్మె లో ప్రత్యక్షంగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ బాలరాజు సిహెచ్ సత్తెమ్మ పద్మ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రాన్ని ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్





## వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం చాలా సంతోషంగా ఉంది : వల్లమల్ల ప్రవీణ్ మల్కాజ్గిరి ఎస్సీ సెల్ కన్వీనర్

**ప్రజా స్వేచ్ఛమే 08 ఘట్కేసర్ ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్ చౌరస్తా వరంగల్ రహదారిలో వల్లమల్ల సంధ్యారాణి ప్రవీణ్ హెల్పింగ్ హాండ్స్ మేడ్చల్ మల్కాజిగిరి ఎస్సీ సెల్ కన్వీనర్ వల్లమల్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో పెరుగన్నం మరియు చలివేంద్రాన్ని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గురువారం ఉదయం ప్రారంభించారు ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఆకలితో అలమటిస్తున్న పేదవారి కడుపు నింపడం ఎంత పుణ్యమో,దాహార్తితో గొంతు ఎండిపోతున్న వారికి మంచినీళ్లను అందించడం కూడా అంతే పుణ్యమని భవిష్యత్తు కాలంలో ప్రవీణ్ ఒక మంచి నాయకుడిగా ఎదుగుతారని అన్నారు ప్రవీణ్ మాట్లాడుతూ పెరుగన్నం 15 రోజులపాటు చలివేంద్రం నెలరోజుల పాటు అందుబాటులో ఉంటాయని ప్రయాణికులు ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి టీం సభ్యుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటికాల కృష్ణారెడ్డి పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్ ఉమ్మడి ఘట్కేసర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్రి హేమంత్ నరేష్ గౌడ్ ప్రవీణ్ కుమార్ సుధాకర్ దినేష్ చౌదరిగుడా మాజీ వార్డ్ సభ్యులు నర్సింగ్ ముదిరాజ్ భోజిరెడ్డి రాములు నాయక్ కృష్ణ నాయక్ నాతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# నిందితుడిని వారంటిష్ జడ్జి ముందు హాజరపరిచిన పోలీసులు

**ప్రజా స్వేచ్ఛ 08 ఘట్కేసర్ ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బి.సురేందర్ రెడ్డి తండ్రి దివంగత యాదవ రెడ్డి వయస్సు 50 సంవత్సరాలు, ఘట్కేసర్ మండల్ కొర్రెముల గ్రామంలోని సర్వేనెంబర్ 740/ 741/మరియు 742/ 2604/06, 6439/06, 1459/06, 2115/06, 2116/06, 4843/06, 8729/06, 2316/06, 8728/06 & 5281/07 గల 6-00 విస్తీర్ణం గల ప్లాట్ చేయబడిన భూమి యొక్క యజమానులు మరియు వారు దానిని వేర్వేరు అమ్మకపు పత్రాల కింద కొనుగోలు చేశారు. నిందితుడు కట్కూరి ప్రభాకర్ రెడ్డి కూడా అదే సర్వే నంబర్లలో 6292 చదరపు గజాల విస్తీర్ణాన్ని జిపిఏ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.15909/2005 ద్వారా కొనుగోలు చేశాడు, ఇది ఫిర్యాదుదారు భూమికి ఆనుకుని ఉంది. అతను తన మొత్తం భూమిని ఎ.వీరయ్య మరియు పి. సోమి రెడ్డిలకు రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.6317/06 మరియు 6318/06



ద్వారా విక్రయించాడు తర్వాత కూడా నిందితుడు ఇట్టి భూమిని ఇతర వ్యక్తులను మోసం చేసి వారికి అమ్మి రిజిస్టర్ చేయడంతో,అ తర్వాత వారు మోసపోయామని గ్రహించిన తర్వాత వారు నిందితుడిపై ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు మరియు ఎఫ్ ఐ ఆర్ నంబర్ 335/2011 ద్వారా కేసు నమోదు చేయబడింది.ఈ కేసు విషయంలో నిందితుడు బెయిల్పై విడుదలైన తర్వాత మరలా 31 నకిలీ పత్రాలను తయారుచేసి అట్టి నకిలీ పత్రాలు తన ఒరిజినల్ సేల్ కమ్ జిపిఏ నంబర్ 15909/2006, లింక్ డాక్యుమెంట్ నంబర్ను ప్రస్తావించాడు. కానీ అప్లాట్ ఫిర్యాదుదారుడి భూమిలోని ప్లాట్ ఏరియాను భౌతికంగా చూపిస్తున్నాయి. డబుల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్లతో కొనుగోలు చేసిన వ్యక్తులు ఫిర్యాదుదారుడి భూమిలోకి చొరబడి సమస్యలను సృష్టిస్తున్నారు. నిందితులు మరియు ఇతరులు తప్పుడు పత్రాలను సృష్టించి భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు. అందువల్ల అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా . నిందితుడు కట్కూరి ప్రభాకర్ రెడ్డి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతుండడంతో కోర్టు వారెంట్ ఇష్యూ చేయడంతో పోలీసులు అతని గురువారం పట్టుకొని కోర్టులో హాజరు పరిచారు

# జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్

మర్యాదపూర్వకంగా కలిసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ మే 08 శేరి లింగంపల్లి**

శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నూతనంగా నియమింపబడిన హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది.గచ్చిబౌలి డివిజన్ ప్రాంతంలో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని,అసంపూర్ణంగా ఉన్న పనులను తక్షణమే పునఃప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని కమిషనర్ ని కోరారు. ముఖ్యంగా చెరువుల అభివృద్ధి, పార్కుల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు మెరుగుపరచడంలో సమన్వయంతో పనిచేయాలని కోరుతూ,అభివృద్ధి పట్ల సంకల్పంతో ముందుకెళ్లే దిశగా కమిషనర్ తో పరస్పర సహకారం కొనసాగించాలని పేర్కొన్నారు.

# చిన్నపాటి సాంకేతికతతో లెక్కలు సులభంగా చేయొచ్చు:సి.ఎల్.జీ.నాథ్



**ప్రజా స్వేచ్ఛ మే 08 శేరిలింగంపల్లి ప్రతినిధి (అశోక్)**


మాదాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ నాలుగవ రోజు లో భాగం గా స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు ఆహ్వానం మేరకు అర్ బి ఐ రిటైర్డ్ ఉద్యోగి సీ.ఎల్. జి.నాథ్ పాఠశాల కు విచ్చేసి ప్రార్థన లో పాల్గొని గణితం పట్ల ఆసక్తి, అభిరుచి, సులభమైన పద్ధతి లో గణితం నేర్పడానికి అనువుగా క్విక్కర్ లెర్నింగ్ అనే సమూహం తో తను పరిశోధించిన గణిత భావనలు పిల్లలకు నేర్పించారు. ఎక్కాలు లేకుండా కేవలం 100 అంకెలతో 9 లోపు సంఖ్య ల గుణాకార భావన, విథౌట్ బారోయింగ్, సబ్ట్రాక్షన్, 1వ తరగతి విద్యార్థుల కు
కేవలం ఐదు అంకెలతో ( 1,2,3,4,5) కూడిక లను నేర్పే విధానం అవగాహన పరిచి పిల్లల చే చేయించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జర్నలిస్ట్ నర్సింలు తన పిల్లల తో, పోలీస్ కానిస్టేబుల్ నర్సింలు కుమార్తె తో పాల్గొని ప్రభుత్వ పాఠశాల గొప్పతనం గురించి సమ్మర్ క్యాంప్ నడిచే విధానం పట్ల ఆనందిస్తూ ప్రోత్సహిస్తూ అభినందించి పిల్లలకు మంచి సూచనలు చేశారు.

# ఆపరేషన్ సింధూర్ తో పాక్ కు గుణపాఠం చెప్పిన భారత్

తీవ్రవాద శిబిరాలు తుదముట్టించాలి.

హర్షం వ్యక్తం చేసిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి

**ప్రజా స్వేచ్ఛ. జిల్లా ప్రతినిధి. వనపర్తి.**





భారత సైనిక దళాల పనితీరు చూస్తుంటే గర్వంగా ఉందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అమాయకులను కాల్చి చంపిన ఉత్తరం మొక్కలపై భారత సైన్యం చేపట్టిన చర్యలకు సెల్యూట్ అని మాజీ మంత్రి కొనియాడారు. పార్టీలకతీతంగా ఈ దేశమంతా మీ వెనక నడుస్తుంది. భారతీయులందరం ఏకమై అయితే చాటాల్సిన సందర్భం ఇది. ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన దాడులతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుద దళాలు జరుగుతున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగా ఉందని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పాల్గాం ఉగ్రదాడితో అమాయక దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆ బాధతో దేశ మొత్తం కన్నీరు పెట్టిందని గుర్తు చేశారు. ఆ ధాడికి ప్రతికారంగా దేశ సాయుధ దళాలు ఉగ్రవాదుల స్తావరాల నిర్మూలనకు ఆపరేషన్ సింధుర్ పేరుతో, చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు.

# బిజినెస్

# గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్‌లో మరోసారి లేఆఫ్స్.

## నెల వ్యవధిలోనే రెండోసారి..!




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, టారిఫ్ వార్, అమెరికాలో మాంద్యం భయాలు, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 100 కంపెనీలు 27 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటు వేశాయి. తాజాగా గ్లోబల్ టెక్ దిగ్గజం 'గూగుల్' ఉద్యోగులకు మరోసారి లేఆఫ్‌లు ప్రకటించింది. సేల్స్, పార్ట్‌నర్‌షిప్ విభాగాలను పర్యవేక్షించే తమ గ్లోబల్ బిజినెస్ ఆర్గనైజేషన్‌లో 200 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కంపెనీలో పునర్‌వ్యవస్థీకరణ చర్యల్లో భాగంగానే లేఆఫ్స్ ప్రకటించినట్లు తెలుస్తోంది. ఇక నెల రోజుల వ్యవధిలోనే గూగుల్ తన ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించడం ఇది రెండోసారి కావడం గమనార్హం. గత నెల 11వ తేదీన కూడా ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను తొలగించింది. ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్లలో పనిచేసే ఉద్యోగులపై ఈ వేటు పడింది. ఇక గతేడాది అంటే 2024 డిసెంబర్‌లో 10 శాతం మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అంతకుముందు ఏడాది (2023) జనవరిలో 12 వేల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఇటీవలి కాలంలో చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని కంపెనీలు పలు కారణాలు చూపుతూ పెద్దఎత్తున ఉద్యోగులను తొలగించాయి. లేఆఫ్స్.ఎఫ్‌వై వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2025లో సాంకేతిక రంగంలో 100 కంపెనీలు 27,762 మంది ఉద్యోగులను తొలగించాయి. అంతకుముందు ఏడాది టెక్ రంగంలో 549 కంపెనీలు 1,52,472 మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. 2023లో 1,193 కంపెనీలు 2,64,220 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి.

## జియోకు పెరిగిన కస్టమర్లు




దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో కస్టమర్లను ఆకట్టుకోవడంలో దూసుకుపోతున్నది. మార్చి నెలలోనూ 21.74 లక్షల మంది జియో నెట్‌వర్క్ పరిధిలోకి చేరడంతో మొత్తం సంఖ్య 46.97 కోట్లకు చేరుకున్నారని టెలికం నియంత్రణ మండటి ట్రాయ్ వెల్లడించింది. అలాగే భారతీ ఎయిర్‌టెల్ పరిధిలోకి 12.50 లక్షల మంది చేరడంతో మొత్తం సంఖ్య 38.98 కోట్లకు చేరుకున్నారు. కానీ, వొడాఫోన్ ఐడియా మాత్రం 5.41 లక్షల మంది మొబైల్ కస్టమర్లను కోల్పోయింది. దీంతో కంపెనీ కస్టమర్ల సంఖ్య 20.53 కోట్లకు పడిపోయారు.


---

## స్టాక్ మార్కెట్లోకి మౌరిటెక్

రాష్ట్రానికి చెందిన ఐటీ సొల్యూషన్స్ అండ్ సేవల సంస్థ మౌరిటెక్..స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది. రూ.1,500 కోట్ల నిధుల సేకరణకు సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. గతంలో సెబీకి దరఖాస్తు చేసుకున్న సంస్థ..ఆ తర్వాత విరమించుకున్నది. మళ్లీ తొమ్మిది నెలల తర్వాత ఈ నెల మొదట్లో సెబీకి దరఖాస్తు చేసుకున్నది. సెబీకి సమర్పించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్‌పెక్టస్‌లో కొత్తగా షేర్లను విక్రయించడం ద్వారా రూ.250 కోట్లు, ప్రమోటర్లు, ఇతర వాటాదారుల వాటాను విక్రయించడం ద్వారా మరో రూ.1,250 కోట్లు సేకరించాలనుకుంటున్నంది. ప్రమోటర్లలో సుజాయ్ పతురు రూ.726.30 కోట్ల విలువైన షేర్లు, అనిల్ రెడ్డి యెర్రంరెడ్డి రూ.370.60 కోట్ల విలువైన షేర్లను, శ్రీనివాసు రాం సందకకు చెందిన రూ.153.10 కోట్ల విలువైన షేర్ల విక్రయించనున్నారు.


# స్మార్ట్‌ఫోన్ రంగంలో సంచలనం..

## పది వేల ఎంఏహెచ్ బ్యాటరీతో రియల్‌మీ ఫోన్..!




భారతదేశంలో ప్రముఖ స్మార్ట్ ఫోన్ తయారీ సంస్థగా ఉన్న రియల్ మీ త్వరలో 10 వేల ఎంఏహెచ్ బ్యాటరీతో స్మార్ట్ ఫోన్‌ను లాంచ్ చేయనుందని పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో చైనాలో విడుదలైన రియల్ మీ జీటీ-7 స్మార్ట్ ఫోన్ ఇండియన్ వేరియంట్ ఒక ప్రధాన హైలైట్‌గా ఉంటుందని భావిస్తున్నారు. ముఖ్యంగా రియల్ మీ జీటీ 7 ప్రో నవంబర్ 2024లో భారతదేశంలో ప్రారంభించారు. అయితే తాజాగా 10,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 320 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో ఉండే కాన్సెప్ట్ ఫోన్ గురించి రియల్ మీ ప్రకటించింది. రియల్ మీ జీటీ -7 ఫోన్‌తో పాటు కాన్సెప్ట్ ఫోన్‌ను ఆవిష్కరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ కాన్సెప్ట్ ఫోన్ వాణిజ్య మార్కెట్లోకి వస్తుందో లేదో స్పష్టంగా తెలియకపోయినా ఇది స్మార్ట్‌ఫోన్ బ్యాటరీ టెక్నాలజీ భవిష్యత్‌ను అర్థం చేసుకోవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రియల్ మీ కాన్సెప్ట్ ఫోన్‌లో ఇంత పెద్ద బ్యాటరీ ఉన్నప్పటికీ ఫోన్ ప్రోటోటైప్ 8.5 మిమీ కంటే తక్కువ మందం, 200 గ్రాముల కంటే కొంచెం ఎక్కువ బరువు ఉంటుందని రియల్‌మీ ధ్రువీకరించింది. ఈ ఫోన్ సెమీ ట్రాన్స్‌పరెంట్ బ్యాక్ కవర్‌తో వస్తుందని స్పష్టం చేసింది. రియల్ మీ జీటీ కాన్సెప్ట్ ఫోన్ డిజైన్ అత్యుత్తమ లక్షణాలలో ఒకటిగా నిలుస్తుంది. ముఖ్యంగా మినీ డైమండ్ ఆర్కిటెక్చర్ డిజైన్ వల్ల పది వేల ఎంఏహెచ్ బ్యాటరీ స్మార్ట్ ఫోన్‌లో అమర్చడానికి సాధ్యపడిందని రియల్ మీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ డిజైన్ ప్రపంచంలోనే అత్యంత ఇరుకైన ఆండ్రాయిడ్ మెయిన్‌బోర్డ్‌కు దోహదం చేస్తుంది. రియల్‌మీ కొత్త కాన్సెప్ట్ ఫోన్‌లో అల్ట్రా-హై సిలికాన్-కంటెంట్ యానోడ్ బ్యాటరీ కూడా ఉంది. ఈ బ్యాటరీ 10 శాతం సిలికాన్ నిష్పత్తితో వస్తుంది. ఇ రియల్ మీ జీటీ కాన్సెప్ట్ ఫోన్ ఇంకా ప్రోటోటైప్ దశలోనే ఉన్నప్పటికీ దాని డిజైన్, ఫీచర్లు స్మార్ట్‌ఫోన్‌ల భవిష్యత్ ఎక్కువ బ్యాటరీ లైఫ్, వేగవంతమైన ఛార్జింగ్, ఫోన్ స్పేస్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించడం ఎలా? అనే విషయాన్ని తెలుసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. రియల్ మీ తీసుకున్న సాహసోపేతమైన చర్య స్మార్ట్ ఫోన్ పరిశ్రమకు కొత్త ప్రమాణాన్ని సెట్ చేస్తుందని వివరిస్తున్నారు.

# స్టేడియంలో ఫ్లడ్‌లైట్స్ సమస్య..
## ఢిల్లీ, పంజాబ్ మ్యాచ్ రద్దు



ధర్మశాల వేదికగా జరుగుతున్న పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ రద్దయింది ( 2025) స్టేడియంలో అమర్చిన ఫ్లడ్‌లైట్లలో సమస్య కారణంగా ఈ మ్యాచను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. స్టేడియం ఉన్న ప్రాంతంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం తలెత్తింది. దీంతో సరఫరా లేక ఫ్లడ్‌లైట్లు ఆగిపోయింది. దీంతో మ్యాచ్‌ను అర్ధంతరంగా ఆపేశారు. దీంతో ప్రేక్షకులకు కలిగిన అసౌకర్యానికి బీసీసీఐ క్షమాపణలు చెప్పింది. టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఢిల్లీ టీమ్ బౌలింగ్‌కు ప్రారంభించింది. 10 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 122 పరుగులు చేసింది. ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య (70), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (50 నాటౌట్) అర్ధశతకాలు సాధించారు. ఈ మ్యాచ్ రద్దు కావడంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది.

---

# ఐపీఎల్‌లో జోరుగా ఆటగాళ్ల భర్తీ..
## రాజస్థాన్ స్క్వాడ్‌లో ఇద్దరు సఫారీలు



ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆటగాళ్ల భర్తీ ప్రక్రియ జోరందుకుంది. గాయపడిన క్రికెటర్ల స్థానంలో కొత్తవాళ్లను తీసుకుంటున్నాయి ఫ్రాంచైజీలు. తాజాగా రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం ఇద్దరితో ఒప్పందం కుదుర్చుకుంది. గాయం కారణంగా తదుపరి మ్యాచ్‌లకు దూరమైన నితీశ్ రానా, పేసర్ సందీప్ శర్మ ల స్థానాన్ని దక్షిణాఫ్రికా ఆటగాళ్లతో భర్తీ చేసింది. లెఫ్ట్ హ్యాండర్ అయిన నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా లువాన్ డ్రె ప్రిటోరియన్ , స్పీడ్‌స్టర్ సందీప్ స్థానంలో నంద్రే బర్గర్ లు రాజస్థాన్ స్క్వాడ్‌లో చేరనున్నారు. పద్దెనిమిదో సీజన్‌లో నిలకడగా రాణించిన నితీశ్ గాయం వల్ల కోల్‌కతా పోరుకు దూరమయ్యాడు. 11 మ్యాచుల్లో 161.94 స్ట్రయిక్ రేటుతో 217 రన్స్ చేసిన అతడి అత్యధిక స్కోర్.. 81. టాపార్డర్‌లో కీలకమైన రానా స్థానంలో అతడి మాదిరిగా ధాటిగా ఆడగల ప్రిటోరియస్‌తో రాజస్థాన్ ఒప్పందం చేసుకుంది. ఎస్ఏ 20లో పార్ల్ రాయల్స్ జట్టు తరఫున ఈ యంగ్‌స్టర్ పరుగుల వరద పారించాడు. 12 మ్యాచుల్లోనే 397 రన్స్ బాదాడు. ఇప్పటివరకూ 33 టీ20లు ఆడిన ప్రిటోరియస్ 147.17 స్ట్రయిక్ రేటుతో 911 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో సుదీర్ఘ అనుభం కలిగిన సందీప్ శర్మ ఈసారి 10 మ్యాచులు ఆడాడు. అతడి వేలికి గాయం అయింది. దాంతో, అతడి స్థానంలో సఫారీ పేసర్ నంద్రె బర్గర్ జట్టుతో కలువనున్నాడు. నిరుడు రూ.3.5 కోట్లు పలికిన ఈ యువకెరటం రాజస్థాన్ తరఫున 6 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ అనే కాదు.. చెన్నై, సన్‌రైజర్స్, ఢిల్లీ జట్లు గాయపడిన ఆటగాళ్ల స్థానాన్ని కొత్తవాళ్లతో భర్తీ చేసిన విషయం తెలిసిందే.

# స్పోర్ట్స్

## ధోనీ, విరాట్ బాటలోనే రోహిత్ శర్మ..!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బుధవారం అకస్మాత్తుగా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. సోషల్ మీడియా వేదికగా రిటైర్మెంట్‌పై ప్రకటించాడు. రోహిత్ నిర్ణయం అభిమానులను షాక్ గురి చేసింది. మహేంద్రసింగ్ ధోనీ సైతం 2014లో రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యంలు ముంచెత్తాడు. విరాట్ కోహ్లీ సైతం 2022లో హఠాత్తుగా టెస్ట్ జట్టు కెప్టెన్సీని వదులుకున్నాడు. ప్రస్తుతం రోహిత్ ఓ అడుగు ముందుకేసి కెప్టెన్సీతో పాటు టెస్టు ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ధోనీ డిసెంబర్ 2014లో టెస్ట్ క్రికెట్ కెప్టెన్సీని వదులుకున్నాడు. ఆ సమయంలో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. నాలుగు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మూడో మ్యాచ్ డిసెంబర్ 26-30 మధ్య జరుగుతోంది. ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఆతిథ్య జట్టు సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. మ్యాచ్ ముగిసిన తర్వాత ధోనీ టెస్ట్ జట్టు కెప్టెన్సీని విడిచిపెట్టి రిటైర్మెంట్ ప్రకటించారు. దాంతో అభిమానులంతా షాక్‌కు గురయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో మూడవ టెస్ట్‌లో కెప్టెన్సీని వదిలేసిన తర్వాత విరాట్ కోహ్లీ చివరి టెస్ట్‌లో ధోని స్థానంలో జట్టును నడిపించాడు. కింగ్ కోహ్లీ 2022 వరకు భారత జట్టుకు నాయకత్వం వహించాడు. కానీ, దక్షిణాఫ్రికాతో ఓటమి తర్వాత, విరాట్ జనవరి 15న కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అంతకు ముందు టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలిగాడు. విరాట్ కోహ్లీ తర్వాత రోహిత్ శర్మకు టెస్ట్ నాయకత్వం వహించాడు. ఆస్ట్రేలియా పర్యటన వరకు కెప్టెన్‌గా కొనసాగాడు. రోహిత్ కెప్టెన్సీలో భారత్ 24 టెస్టులు ఆడింది. ఇందులో టీమిండియా 12 టెస్టులు గెలిచింది. తొమ్మిదింట్లో ఓడిపోగా.. మూడు డ్రాగా ముగిశాయి. టెస్టుల నుంచి రిటైర్ అయిన రోహిత్ వన్డేల్లో మాత్రం కనిపించనున్నాడు.



# విజయ్ దేవరకొండ ముచ్చటగా మూడోసారి?

సినీరంగంలో కొన్ని కాంబినేషన్‌లకు తిరుగులేని క్రేజ్ ఉంటుంది. అలాంటి వాటిలో విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న ఒకటి. వీరిద్దరు కలిసి నటించిన 'గీత గోవిందం' 'డియర్ కామ్రేడ్' చిత్రాలు మంచి విజయాల్ని సాధించాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సక్సెస్‌ఫుల్ జోడీ మరోమారు వెండితెరపై సందడి చేయబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' చిత్రంలో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా అనంతరం రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ పీరియాడిక్ చిత్రంలో నటించనున్నారు విజయ్ దేవరకొండ. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. ఈ చిత్రంలో కథానాయికగా రష్మిక మందన్నను ఖరారు చేసినట్లు వార్తలొస్తున్నాయి. కథానాయిక అన్వేషణలో చాలా మంది పేర్లను పరిశీలించిన చిత్రబృందం చివరకు రష్మిక మందన్న వైపు మొగ్గుచూపారని చెబుతున్నారు. ఈ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో 'గర్ల్‌ఫ్రెండ్', హిందీలో 'తమా' చిత్రాల్లో నటిస్తున్నది.



# నాని 'హిట్ 3' సంచలనం..


## విడుదలైన ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్!

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నాని నటించిన తాజా చిత్రం 'హిట్ 3' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. మే 1, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం.. ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న 'హిట్ 3' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా బ్రేక్ ఈవెన్ సాధించిన చిత్రం ఇదే కావడం విశేషం. ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను దాటి, నిర్మాతలకు లాభాల పంట పండిస్తోంది. 'హిట్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో చిత్రంపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని అందుకుంటూ, హిట్ 3 సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించడంలో సఫలమైంది. నాని నటన, శైలేష్ కోలను కథనం, దర్శకత్వం సినిమా విజయానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు చెబుతున్నారు. తక్కువ సమయంలోనే బ్రేక్ ఈవెన్ సాధించిన ఈ చిత్రం రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టిస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. దాంతో, నాని అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావడంతో ఆనందిస్తున్నారు.

# శ్రీనిధి శెట్టి జీవితంలో ఇంత విషాదం దాగుందా.. ?



ప్రస్తుతం వరుస విజయాలను అందుకుంటూ ఫుల్ జోష్ మీదుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. 2016 మిస్ సుప్రానేషనల్ కిరీటాన్ని గెలిచిన తర్వాత మోడలింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. కేజీఎఫ్ సినిమాతో నటిగా మారింది. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన కేజీఎఫ్ 1, 2 చిత్రాల్లో నటించి పాన్ ఇండియా లెవల్లో క్రేజ్ సొంతం చేసుకుంది. మొదటి సినిమాతోనే ఊహించని ఫాలోయింగ్ వచ్చేసింది. ఆ తర్వాత విక్రమ్ తో కలిసి తమిళ చిత్రం కోబ్రాలో నటించింది. ఇక ప్రస్తుతం న్యాచురల్ స్టార్ నాని సరసన హిట్ 3 మూవీలో నటించింది. ఈ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఈ మూవీతో మరో హిట్టు ఖాతాలో వేసుకుంది ఈ మంగుళూరు బ్యూటీ. కానీ శ్రీనిధి శెట్టి జీవితంలో తీరని విషాదం దాగుందని మీకు తెలుసా.. ఆమె 14 ఏళ్ల వయసులోనే తన తల్లిని కోల్పోయిందట. ఇటీవల హిట్ 3 ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూ ఈ విషయాన్ని వెల్లడిస్తూ భావోద్వేగానికి గురైంది. తాను పదవ తరగతిలో ఉన్నప్పుడే తన తల్లిని కోల్పోయానని.. ఆ సమయంలో దేవుని పట్ల భక్తి, నమ్మకం, ప్రతిదీ ఒక్కసారిగా ముక్కలైపోయినట్లు అనిపించిందని చెప్పుకొచ్చింది. శ్రీనిధికి ఇంట్లో ఉండటానికి ఇష్టం లేదు. అందుకే బెంగుళూరు వచ్చేసి అక్కడ కొత్త మనుషులతో జీవిస్తూ పాత విషయాలను మర్చిపోయేందుకు ప్రయత్నిస్తుందట.




# ఓటీటీలోకి వచ్చేసిన అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

తమిళ అగ్ర నటుడు అజిత్ కుమార్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఓటీటీలోకి వచ్చేసింది. 'మార్క్ ఆంటోనీ' విజయం తర్వాత దర్శకుడు అధిక్ రవిచంద్రన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా.. అజిత్‌తో పాటు త్రిష, అర్జున్ దాస్, ప్రసన్న, ప్రభు, యోగి బాబు, సునీల్ తదితరులు ఈ సినిమాలో నటించారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం 20 రోజుల్లోనే రూ.250 కోట్లకు గ్రాస్ వసూళ్లను సాధించింది. ఇక బాక్సాఫీస్ వద్ద హిట్‌గా నిలిచిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను పంచుకుంది నెట్‌ఫ్లిక్స్. చాలా కాలం తర్వాత అజిత్ పూర్తిస్థాయి మాస్ కమర్షియల్ చిత్రంలో నటించడంతో అభిమానులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. ఈ సినిమా అజిత్ ఫ్యాన్స్‌కు పండగలాంటిదని, అతని పాత సినిమాల సంభాషణలు, సన్నివేశాలను ప్రస్తావిస్తూ ఉత్సాహభరితంగా కనిపించిన అజిత్‌ను తెరపై చూడటం థ్రిల్లింగ్ అనుభవమని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.

# 'మహాభారత్'లో శ్రీకృష్ణుడి రోల్ చేయాలని ఉంది



బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'మహాభారత్' గురించి తాజాగా మాట్లాడారు. మహాభారత్ తనకు శ్రీకృష్ణుడి పాత్రలో నటించాలని ఉందని మనసులోని మాటను చెప్పుకోచ్చాడు. ఈ ఇతిహాసాన్ని భిన్నమైన రీతిలో, భారీ స్థాయిలో తెరకెక్కించాలని ఆమిర్ ఎప్పటినుంచో కలలు కంటున్న విషయం తెలిసిందే. తాజాగా జరిగిన ఇండియాఏ2047 సమ్మిట్‌లో అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. మహాభారత్ డ్రీమ్ ప్రాజెక్ట్ గురించి స్పందించాడు. 'మహాభారత్' తన జీవితకాలపు స్వప్నమని, అయితే అది చాలా కష్టమైన ప్రాజెక్ట్ అని అన్నారు. "మహాభారత్ మిమ్మల్ని ఎప్పటికీ నిరాశపరచదు, కానీ మీరు మహాభారత్‌ను నిరాశపరచవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సినిమాలో తాను ఏ పాత్ర పోషించాలని అనుకుంటున్నారని అడిగిన ప్రశ్నకు అమీర్ ఖాన్ సమాధానమిస్తూ, "నిజానికి, కృష్ణుడు పాత్ర నన్ను బాగా ఆకర్షిస్తుంది. ఆయనంటే నాకు చాలా స్ఫూర్తి. కాబట్టి ఆ పాత్రను పోషించాలని ఉంది" అని అన్నారు. 'మహాభారత్'ను ఒక భారీ ఫ్రాంచైజీగా రూపొందించాలని, అన్ని భాగాలు ఒకేసారి చిత్రీకరించబడతాయని, వివిధ దర్శకులు ఒక్కో భాగానికి దర్శకత్వం వహిస్తారని ఇదివరకే అమీర్ ఖాన్ తెలిపారు. మొదట్లో నిర్మాతగా మాత్రమే ఉండాలని భావించిన ఆయన, ఇప్పుడు కృష్ణుడి పాత్రపై తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేశారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492